# విధివంచిత

రచన :
శ్రీ కాళ్ళ గోవిందరావు.

(గత సంచిక తరువాయి)

త్రెల్లనివన్నీ పాలని నమ్మి మోసపోయింది. రాను రాను ఆమె హృదయంలో ప్రతీకార జ్వాల లేచి ఆమెను దహించసాగింది. జరిగిన ఘోరం ఆమెను ఆడపులిలా తయారు చేసింది. నాశీలానికి వాడి ప్రాణాన్ని బలి తీసుకుంటాను. అని మొండి పట్టుదలతో నందన గాఢ నిద్రలో వున్నట్టుగా నటించసాగింది. కాని అలసిపోరాడిన ఆమెశరీరం ఆమె మాటవినగుండా చిన్న మగత నిద్రపట్టింది. కొంత సేపటికి మెలుకవ వచ్చి గబుక్కున లేచి మంచంవైపు చూసింది. ప్రభాకర్ కప్పను మింగిన పాములా గుర్రుపెట్టి నిద్రపోతున్నాడు. తను పగతీర్చుకోడానికి యిదే మంచి అదననుకొని గోడప్రక్కగావున్న చిన్న గునపం ముక్కని తీసుకొని మొండి ధైర్యంతో ఆమె శక్తినంతా వుపయోగించి బలంగా ముసుగుతన్ని పడుకున్న ప్రభాకర్ కడుపు మీద, గుండెలమీద పొడిచింది, ఒకటికాదు, రెండుకాదు ఆవేశంలో ఎన్నిసార్లు పొడిచిందో ఆమెకే తెలీదు. మహంకాళిలా వుంది నందన. "అమ్మా...అని అరుస్తూ దుప్పటితొలగించి న...ం...ద...నా నువ్వా?" అని అంటూ ప్రాణంవిడిచాడు గోపాల్. ప్రభాకర్ అనుకొని చంపిన నందన గోపాల్ శవాన్ని చూసి మొదలు నరికిన చెట్టులా కూలిపోయింది, ఆమెకు నిద్ర పట్టిన తరువాత ప్రభాకర్ వెళ్ళిపోయాడిని, ఆ మంచంపై రెండో ఆటసినిమా కెళ్ళి వచ్చిన గోపాల్ పడుకున్నాడని. పాపం నందన కేం తెలుసు? జరిగిన పొరపాటు తెల్సుకొని విలపించింది నందన. యిక అక్కడ వుంటే ఆమెకు ప్రమాదమని దేవుడిపై భారంవేసి రైలెక్కింది...

♦ ♦ ♦

"ఇల్లువిడిచిన ఆడది, కుక్కలు చింపిన విస్తరి లాంటిది..." రాఘవరావు మాటలకు నందన పాతజ్ఞాపకాల నుంచి తృళ్ళిపడి, ఆ ఆతృతను, భయాన్ని లోలోపలే అణుచుకొని చీరె చెమట పట్టిన మొహాన్ని పైటచెంగుతో ఒత్తుకొని రాఘవరావన్న మాట పూర్తిగా వినకపోయినా అవునన్నట్టుగా తలాడించింది.

ఆమె నట్టే విసిగించ దల్చుకోలేక యింటి దగ్గర తీరుబడిగా అన్ని విషయాలు తెలుసుకో వచ్చును. ఆ తరువాత భవిష్యత్ కార్యక్రమం ఆలోచించ వచ్చని నిర్ణయించుకొని డ్యూటీని అప్పగించి యింటికి చేరుకున్నాడు రాఘవరావు నందన తోసహా.

నందన యింట్లో ఎదురుగా వున్న గోపాల్ ఫోటోచూసి ఆటంబాంబ్ నెత్తిన పడిన దానిలా నిల్చుండి పోయింది!

"వీడే నమ్మా నా ఒక్కగానొక్క కొడుకు, నేడే రేపో రావచ్చు..." అని నందనకు కొడుకు ఫోటో చూపిస్తున్న రాఘవరావు పోస్ట్‌మేన్ తెచ్చిన టెలిగ్రాంచదివి కుప్పలాకూలి పోయాడు "నాయనాగోపాల్! నీకప్పుడే నూరేళ్ళూ నిండాయా" అని గుండెలు పగిలేలా రోదిస్తూ పిచ్చివాడిలా బస్టేండువైపు పరుగెత్తసాగాడు, కొడుకు శవాన్నైనా చూడొచ్చేమోననే ఆశతో. రాఘవరావు ఘొల్లుకు స్థాణువులా నిల్చుండిపోయిన నందన తృళ్ళిపడి వాస్తవం




గిరి :—రామా ఎక్కడికిరా ? హడావిడిగా వెళ్తున్నావు ?

రామం :—గుడికిరా ?

గిరి :—ఏరోయ్! ఈ మధ్య దేవుడిమీద అంత భక్తి శ్రద్ధలు కలిగాయ్ ఏమిటి ఆశ్చర్యం ?

రామం :—నా చెప్పులు పోయాయిరా, కొనుక్కోడానికి డబ్బులు లేవు అందుకనే !

—ప్రవీణ్ సుశ్రీ, కాజీపేట.

♦ ♦ ♦

మేష్టారు :—నిద్రపోతున్న కుర్రవాడిని లేపి 'వాట్' అంటె ఏమిటిరా ? అని అడిగారు.

కుర్రవాడు :—కంగారుపడుతూ "ఏమి" సార్ అని అన్నాడు.

మేష్టారు ! కరెక్ట్, కూర్చోమన్నారు.

—టి. వి. రావు, కెనాలి.

---

లోనికి చూసింది. టెలిగ్రాం గాలికి రెప-రెప లాడ్డంతో తీసి చదివింది, 'గోపాల్ ని ఎవరో హత్యచేశారు, మీరు బయద్దేరి రావలెను' టెలిగ్రాం సారాంశాన్ని చదివిన నందన ఏమీ గాభరాపడలేదు. "అవును ఈ హత్య చేసింది తనే...ఎందుకు భయపడాలి? భగవాన్ ఏమిటి నీ లీలలు ? ఎవర్ని ఎప్పుడెప్పుడు ఎందుకు కలుపుతావో, ఎందుకు విడదీస్తావో అది నీకే తెలియాలి ? ఈ సృష్టి రహస్యాన్ని మానవ మాత్రులెవ్వరూ కనుగొనలేరు, ఇది ముమ్మాటికి నిజం...నిజం! నిజం!! పిచ్చిదానిలా కేకలు వేసుకుంటూ వూళ్ళోకి నడిచింది నందన.

( సంపూర్ణం )

తండ్రి :—ఏరా వెధవా నీవు ఒక నయాపైసాకు పనికిరావు, నీకొక పెళ్లి చేటూ ?

కొడుకు :—ఏం నాయనా అలా చెప్తారు, మొన్న చీరాలావాళ్ళు పదివేలు కట్నమిస్తామని, బ్రతిమాలారే !

—ఎస్. క్రిష్ణప్రసాద్, చినరావూరు.

♦ ♦ ♦

కొడుకు :—నాన్నా ! సినిమాహాలు తిరగబడిపోయింది.

తండ్రి :—హాలు తిరగబడలేదురా ! కెమెరాన్ని తలక్రిందలుగా పెట్టారు.

—రత్నాకరరావు, కాకినాడ.

♦ ♦ ♦

రోగి :—డాక్టరుగారూ ? మొన్న మీరిచ్చిన మందు సరిగా పని చేయలేదండి !

డాక్టరు :—మొన్న మీ రిచ్చిన నోటు కూడా మారలేదండి ?

—డి. సుధారాణి, విశాఖపట్నం.

♦ ♦ ♦

గోపి :—అరే సీనూ నీకు అసలు బుద్ధే లేదురా !

సీను :—అసలు బుద్ధివుంటే నీతో మాట్లాడేవాడు కాదురా !

డి. శివప్రకాశం, శ్రీహరికోట.

♦ ♦ ♦

భార్య :—(కోపంతో) అసలు మీరు దేనికీ పనికిరారు, తెలిసి తెలిసీ నన్ను మీ నెత్తిన రుద్దారు మావాళ్ళు.

భర్త :—(శాంతముగా) ఆవేశపడకు, నేను దేనికీ పనికిరాకుండా, నువ్వు నల్గురు బిడ్డలకు ఎలా తల్లి అయ్యావు, చెప్పు.

—కె. రవికుమార్, కర్నూలు

♦ ♦ ♦

తల్లి :—బ్రతుకతెలీనవారు బడిపంతులవుతారనే సామెత నీ పట్ల నిజమైందిరా !